నేడు జర్నలిస్టులకు ఉచిత గుండె వైద్యశిబిరం

మియాపూర్ , జనవరి 11 : జర్నలిస్టుల ఆరోగ్యభద్రత కోసం ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు శనివారం తెలిపారు. వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని బండారు దవాఖాన ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు కార్డియాలజిస్ట్ డాక్టర్ సుశ్రుత్ పర్యవేక్షణలో శిబిరం నిర్వహిస్తున్నామని, జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలని బాలరాజు కోరారు. జర్నలిస్టులు తమ వృత్తిలో నిత్యం ఒత్తిడికి గురవుతున్నారని, తద్వారా గుండె సంబంధిత వ్యాధుల బారిన పడుతుండటం ఆందోళనకరమన్నారు. జర్నలిస్టులు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని, వృత్తితో పాటు ప్రతి జర్నలిస్టు తమ ఆరోగ్యంపైనా శ్రద్ధ వహించాలని బాలరాజు కోరారు.

విద్యుత్ ఉండని ప్రాంతాలు

జీడిమెట్ల : విద్యుత్ మరమ్మతుల కారణంగా 11 కె.వి.ఆంధ్రా పాలిమర్స్ ఫీడర్ పరిధి జీడిమెట్ల సబ్ స్టేషన్ – 3 పరిధిలో ఆదివారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని షాపూర్‌నగర్ ఏఈ ఈఎస్ఆర్ కృష్ణ శనివారం తెలిపారు. ఫీ జ్ – 5 ఇండస్ట్రియల్ ఏరియా, 11 కె.వి. ఫాక్స్ సాగర్ బకలైట్ హైలం, రాంరెడ్డినగర్, జీడిమెట్ల సబ్ స్టేషన్ నుంచి ఉ దయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, 11 కె.వి. రుద్రాలయ, జగదాం బ, భగత్‌సింగ్ నగర్, వింగ్ టూల్స్, ఇం డస్ట్రీస్ హెటెరో జీడిమెట్ల సబ్ స్టేషన్ – 5 నుంచి మధ్యాహ్నం 1:30 నుంచి సా యంత్రం 4 :30 గంటల వరకు సరఫరాలో అంతరాయం కలుగుతుందని తెలిపారు.

నేడు రక్తదాన, కంటి శిబిరం

జగద్గిరిగుట్ట : యువజన దినోత్సవం నేపథ్యంలో రంగారెడ్డి నగర్ డివిజన్ గాంధీనగర్‌లో రక్తదాన, కంటి చికిత్స శిబిరం నిర్వహిస్తున్నట్టు వివేకానంద యువజన సంఘం అధ్యక్షుడు జల్దాలక్ష్మీనాథ్ తెలిపారు. లయన్స్‌క్లబ్ జీడిమెట్ల సహకారంతో ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సేవలు అందుబాటులో ఉంటాయి. కమ్యూనిటీ హాల్‌లో జరిగే కార్యక్రమంలో స్థానికులు, రక్తదాతలు పాల్గొనాలని కోరారు.

పట్నం నుంచి పల్లెకు..

సంక్రాంతి పండుగకు ప్రజలు పట్నం నుంచి పల్లెకు ప్రయాణమయ్యారు. విద్యార్థులకు వరుస సెలవులు రావడంతో కుటుంబ సభ్యులతో కలిసి ఊర్లకు బయల్దేరారు. శనివారం కొంపల్లిలో కిలోమీటర్ మేరా తమ గ్రామాలకు వెళ్లేందుకు బస్సుల కోసం పడిగాపులు కాశారు. బస్సులు వచ్చినా అప్పటికే ప్రయాణికులతో కిక్కిరిసిపోవడంతో మరోవైపు ప్రైవేట్ వాహనాలకు భలే గిరాకీ పెరిగింది. డబుల్ ఛార్జీలు తీసుకుంటుడడంతో ప్రయాణికులకు భారంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సరిపడ బస్సులు పండుగ సమయంలోనూ వేయకపోవడంతో ప్రయాణికులు సొంతూర్లకు వెళ్లాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి రోడ్లపై దర్శనమిస్తున్నది.

- కుత్బుల్లాపూర్

ఘనంగా హెల్లెనిక్ ఈవెంట్

ఎంఎల్ఆర్ఐటీ కళాశాలలో జరిగిన హెల్లెనిక్ ఈవెంట్‌లో పాల్గొన్న ఆస్ట్రేలియా పార్లమెంట్ సభ్యుడు జోహాన్ ముల్లహీ, కళాశాల చైర్మన్ మర్రి లక్ష్మణ్ రెడ్డి

దుండిగల్, జనవరి 11 : దుండిగల్‌లోని మర్రి లక్ష్మణ్ రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల (ఎంఎల్ఆర్ఐటీ)లో హెల్లెనిక్ ఈవెంట్‌ను శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ఆస్ట్రేలియా పార్లమెంట్ సభ్యుడు జోహాన్ ముల్లహీ హాజరయ్యారు. ఆస్ట్రేలియన్ లేబర్ పార్టీకి చెందని ప్రసిద్ధ నాయకుడు ప్రవీణ్ కుమార్ పాల్గొని సమాజ అభివృద్ధి, భాగస్వామ్యంపై తన విలువైన అభిప్రాయాలను పంచుకున్నారు. ఎక్సెల్ గ్లోబల్ సర్వీసెస్ డైరెక్టర్ శ్రీరామ్ కట్టెల సంస్థాగత దృక్పథం, వినూత్నత, నాయకత్వంపై ప్రత్యేక దృష్టి సారించాలని విద్యార్థులకు సూచించారు. అశివన్ బిందు పాల్గొని కార్యక్రమానికి మరింత ఉత్సాహాన్ని కలిగించారు. కార్యక్రమంలో ఎంఎల్ఆర్ఐటీ కళాశాల చైర్మన్ మర్రి లక్ష్మణ్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా.కే శ్రీనివాస్‌రావు, వైస్ చైర్మన్ మర్రి అరుంధతి, డైరెక్టర్ శ్రేయరెడ్డి, కో – ఆర్డినేటర్ సందీప్, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

సూరారంలోని బచ్‌పన్ స్కూల్‌లో శనివారం సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. పాఠశాల ఆవరణలో భోగిమంటలు, హరిదాసు కీర్తనలతో విద్యార్థులకు మన సంస్కృతి, సాంప్రదాయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో టీవీఆర్ విద్యా సంస్థల చైర్మన్ కోటిరెడ్డి, స్కూల్ డైరెక్టర్ పైనం వేణుమాధవ్, ప్రిన్సిపాల్ సరితారెడ్డి పాల్గొన్నారు.

- దుండిగల్

నేడు ముగ్గుల పోటీలు

బాలానగర్, జనవరి 11 : సంక్రాంతిని పురస్కరించుకొని బాలానగర్ కనకదుర్గ ఆలయం ఎదురు రోడ్డులో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి పేర్కొన్నారు. 12న ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కళాత్మక, వేడుకలకు అద్దం పట్టేలా వేసిన ముగ్గులకు బహుమతులు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. పాల్గొన దలచిన వారు 7386585979 నంబర్‌లో సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలి, మరింత సమాచారం కోసం కార్పొరేటర్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

దుండిగల్ : మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, సంక్షేమసంఘాల నాయకులు, కార్యకర్త శనివారం శంభీపూర్‌లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి, శాలువాతో సన్మానించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. పలువురు సంక్షేమసంఘాల నాయకులు, ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరగా ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం

దుండిగల్ : ప్రజా సమస్యల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకుడు, దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, శంభీపూర్‌లోని ఆయన కార్యాలయంలో శనివారం నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, సంక్షేమ సంఘాల సభ్యులు, కార్యకర్తలు శంభీపూర్ కృష్ణని మర్యాదపూర్వకంగా కలిశారు. తమ, తమ కాలనీలు, బస్తీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఆయన ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని కోరారు.

సంక్రాంతి వేడుకలు

కుత్బుల్లాపూర్, జనవరి 11 : కుత్బుల్లాపూర్ వెంకటేశ్వరనగర్ సత్‌జ్ఞాన్ హైస్కూల్ ఆవరణలో శనివారం సంక్రాంతి వేడుకలు జరుపుకున్నారు. విద్యార్థులు, అధ్యాపకులు నూతన వస్త్రాలను అలంకరించి, పాఠశాల ఆవరణలో తీరొక్క రంగులతో ముగ్గులు వేసి బొమ్మలు పేర్చి గ్రామీణ ప్రాంతంలో సంక్రాంతిని జరుపుకునే తీరును చూపరులను ఆకట్టుకున్నారు. వేడుకల్లో విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చదువుతోనే సమాజంలో గౌరవం

విద్యార్థులకు నోటుపుస్తకాలు పంపిణీ చేస్తున్న సీఐ సతీశ్, ఎస్సై రంజిత్‌రెడ్డి, చంద్రబాబు

దుండిగల్, జనవరి 11: చదువుతోనే సమాజంలో గౌరవం దక్కుతుందని దుండిగల్ సీఐ సతీశ్ అన్నారు. గండిమైసమ్మ – దుండిగల్ మండలం, దుండిగల్‌లోని ఇటుకబట్టీ కార్మికుల పిల్లల కోసం ఇటుకబట్టీల యజమానుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాఠశాల (వర్క్ సైట్)ను సీఐ శనివారం ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. చదువు ప్రతిఒక్కరికీ అవసరమని, చదుకుంటేనే జ్ఞానం లభిస్తుందని సీఐ పేర్కొన్నారు. జ్ఞానవంతులకు సమాజంలో సముచిత స్థానం లభిస్తుందన్నారు. వర్క్‌సైట్ స్కూల్ పేరిట ఇటుకబట్టీల్లో పనిచేస్తున్న ఒడిస్సా కార్మికుల పిల్లలకు పాఠశాల ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు నోటుపుస్తకాలు, పలకలు, బ్యాగులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్సై రంజిత్‌రెడ్డి, దుండిగల్ ఇటుకబట్టీల అసోసియోషన్ అధ్యక్షుడు జీ చంద్రబాబునాయుడు, ఉపాధ్యక్షులు ఎస్.మాధవ్ పాల్గొన్నారు.

సొంతఖర్చుతో వాకింగ్‌ట్రాక్ పునరుద్ధరణ

కేపీహెచ్‌బీ కాలనీ : కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్ రమ్యాగ్రౌండ్‌లోని వాకింగ్ ట్రాక్‌ను సొంతఖర్చులతో పునరుద్ధరిస్తున్నట్లు కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు అన్నారు. శనివారం వాకింగ్‌ట్రాక్ పనులు ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ..15 ఏండ్ల క్రితం ఏర్పాటు చేసిన ట్రాక్ దెబ్బతిందని, శివశక్తి కల్చరల్ అసోసియేషన్ సభ్యుల విజ్ఞప్తి మేరకు.. పునరుద్ధరణ పనులు ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో శివశక్తి కల్చరల్ అసోసియేషన్ సభ్యులు కట్టా నర్సింగరావు, కాముని నర్సింహారెడ్డి, వాసిరెడ్డి లక్ష్మీనారాయణ, జాలారి శివ, నారాయణరావు, రవీందర్‌రెడ్డి, కొండారెడ్డి పాల్గొన్నారు.

వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని శ్రీబెల్ రైస్ కంపెనీ ఎండీ రాఘవ రెడ్డి కోరారు. కేపీహెచ్‌బీ కాలనీ డివిజన్ వసంతనగర్ కాలనీలో శ్రీబెల్‌రైస్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఐడీపీఎల్ ఉద్యోగుల సంఘం కార్యాలయం వద్ద కిడ్నీ, గుండె, లివర్, షుగర్, బీపీ పరీక్షలను నిర్వహించి డాక్టర్లు సలహాలను అందించారు. శిబిరంలో మహిళలు, వృద్ధులు పరీక్షలు చేయించుకున్నారు.

- కేపీహెచ్‌బీ కాలనీ

వర్సిటీ హాస్టల్స్‌లో సమస్యలను పరిష్కరిస్తా

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న వీసీ బాలకృష్ణారెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వర్‌రావు, ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 11 : జేఎన్‌టీయూహెచ్ వర్సిటీలోని హాస్టల్స్‌లో విద్యార్థుల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని వైస్ చాన్స్‌లర్ వి.బాలకృష్ణారెడ్డి అన్నారు. శనివారం వర్సిటీలోని మంజీర, కిన్నెర, కృష్ణ, గౌతమి బాయ్స్ హాస్టల్స్‌ను వీసీ, రిజిస్ట్రార్ వెంకటేశ్వర్ రావు, ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి పరిశీలించారు. విద్యార్థులతో కలసి భోజనం చేశారు. వైస్ చాన్స్‌లర్ మాట్లాడుతూ... సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హాస్టల్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పర్యావరణాన్ని కాపాడుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల విజ్ఞప్తి మేరకు గౌతమి హాస్టల్ సెల్లార్‌ను వాహనాల పార్కింగ్‌కు ఉపయోగించుకునే ఆదేశాలను జారీ చేసినట్లు తెలిపారు. వర్సిటీలో విద్యార్థుల సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకోస్తే.. పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆయా విభాగాల అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ : కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో శనివారం కూరగాయలు. (కేజీ – రూపాయల్లో..) టమాట 13, వంకాయ 23, బెండ 40, పచ్చిమిర్చి 40, బజ్జి మిర్చి 33, కాకర 45, బీర 50, క్యాబేజీ 13, ఫ్రెంచ్ బీన్స్ 45, క్యారెట్ 35, కాలీఫ్లవర్ 30, దొండ 45, చిక్కుడు 45, గోరుచిక్కుడు 28, బీట్‌రూట్ 35, క్యాప్సికం 40, ఆలు 25, కీరా 31, దోస 21, సొర 20, పొట్ల (1) 23, కంద 65, ఉల్లిపాయ 40, ఉల్లిగడ్డ 35, మామిడికాయ(1) 15 నుంచి 20, అరటికాయ(1) 8 నుంచి 9, చామగడ్డ 37, ముళ్లంగి (1) 4 నుంచి 5, మొరంగడ్డ 35, గుమ్మడి 30, నిమ్మ (12) 30 నుంచి 40, మునగ (1) 10 నుంచి 12, పచ్చి బఠానీ 45, పొప్పడి 40, పుట్టగొడుగులు (200గ్రా.) 40, ఎండుమిర్చి 200, అల్లం 80, వెల్లుల్లి 340, చింతపండు 140, కరివేపాకు 80గా ఉన్నాయి. ధరలు నేటి ఉదయం 9 : 30 గంటల వరకు అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

'విలువైన వస్తువులు ఇంట్లో పెట్టొద్దు'

అవగాహన కల్పించేందుకు కరపత్రం విడుదల చేస్తున్న మియాపూర్ ఏసీపీ నర్సింహారావు

మియాపూర్ , జనవరి 11: సంక్రాంతికి సొంతూళ్లకు వెళ్లే వారు విలువైన వస్తువులు ఇంట్లో పెట్టొద్దని మియాపూర్ ఏసీపీ నర్సింహారావు సూచించారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకు పోలీసుశాఖ ఆధ్వర్యంలో ప్రచారాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రూపొందించిన కరపత్రాలను మియాపూర్ ఠాణాలో సీఐ క్రాంతితో కలిసి ఏసీపీ శనివారం ప్రదర్శించారు. ఏసీపీ నర్సింహారావు మాట్లాడుతూ..సబ్ డివిజన్ వ్యాప్తంగా ఆటోలలో మైకులు, కరపత్రాలు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రచారం చేపట్టి అవగాహన కల్పిస్తున్నామన్నారు. విలువైన వస్తువులు, బంగారు ఆభరణాలు, ఇతర ఉపకరణాలను ఇండ్లలో పెట్టవద్దని ఏసీపీ స్పష్టం చేసారు. ఇండ్ల వద్ద ఏర్పాటు చేసుకున్న సీసీ కెమెరాల పనితీరును పరిశీలించుకుని తమ మొబైల్‌కు అనుసంధానించుకొని, గమనిస్తూ ఉండాలన్నారు. ఇండ్ల వద్ద అనుమానిత వ్యక్తులు సంచరిస్తున్నా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. పండుగ నేపథ్యంలో పెట్రోలింగ్ మొబైల్ వాహనాల సంఖ్యను పెంచినట్లు తెలిపారు. ఎటువంటి నేరాలు, చోరీలు చోటుచేసుకోకుండా సబ్ డివిజన్ వ్యాప్తంగా పకడ్బందీ పోలీసింగ్‌ను నిర్వహిస్తున్నట్లు ఏసీపీ స్పష్టం చేశారు.

వైద్యసేవల్లో ఫ్రీ-ఎమర్జెన్సీ

అత్యవసర వైద్యసేవల్లో ఫ్రీ –ఎమర్జెన్సీ హెల్త్‌కేర్ సేవల్లో కొత్త ఆవిష్కరణలను అందించడంలో రెడ్ ర్యాపిడ్ రెస్పాన్స్ ఫోరమ్ వినూత్న రీతిలో ముందుకు సాగుతుందని సంస్థ వైస్ ప్రెసిడెంట్ ప్రశాంత్ అగర్వాల్ అన్నారు. ఫోరమ్ ఆధ్వర్యంలో మాదాపూర్‌లోని ఓ హోటల్‌లో 'ఫ్రీ–హాస్పిటల్ ఎక్సలెన్స్ : అడ్వాన్సింగ్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ ఎఫీషియెన్సీ' థీమ్‌తో నిర్వహించిన కార్యక్రమంలో హెల్త్‌కేర్ లీడర్లు, నిపుణులు పాల్గొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అందించాల్సిన సేవలపై వైద్య నిపుణులు సలహాలు, సూచనలు అందజేశారు.

- కొండాపూర్

ఓబన్న జయంతి నేపథ్యంలో..

కుత్బుల్లాపూర్ : స్వాతంత్ర్య సమరయోధుడు ఓబన్న జయంతి సందర్భంగా శనివారం కొంపల్లి ఉమామహేశ్వర కాలనీలో ఆయన చిత్రపటానికి పూలదండ వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ఓబన్న చేసిన పోరాటం భావితరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు బైరి ప్రశాంత్‌గౌడ్, బీజేపీ అధ్యక్షులు జనార్దన్‌రెడ్డి, కౌన్సిలర్ రాజిరెడ్డి, అసెంబ్లీ కో–కన్వీనర్ పొత్తూరి శివాజీరాజు, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సతీశ్‌సాగర్, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు అంజనేయులు, మహేశ్, నాయకులు పాల్గొన్నారు.

జగద్గిరిగుట్ట : స్వాతంత్ర్య పోరాటంలో వడ్డెర ఓబన్న పోరాటం గొప్పదని పలువురు నాయకులు కొనియాడారు. ఆయన జయంతిని జగద్గిరిగుట్ట లాస్ట్ బస్‌స్టాప్‌లో శనివారం జరిపి అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఎర్ర లక్ష్మయ్య, ఇరగదిండ్ల వెంకటేశ్, రేపన్ గిరిబాబు, హనుమయ్య, ఎల్లయ్య, హన్మంతు, తిమ్మయ్య, నర్సింహ, మల్లేశ్, రాజు పాల్గొన్నారు.

వివిధ కోర్సుల పరీక్షా ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ : ఓయూ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొ. శశికాంత్ తెలిపారు. ఎమ్మెస్సీ (మాలిక్యులర్ అండ్ హ్యూమన్ జెనిటిక్స్) మొదటి, మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షా ఫీజును 16 వరకు, బ్యాచిలర్ ఆఫ్ ఇంటీరియర్ డిజైన్ మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షా ఫీజును 23 వరకు సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. ఐదేండ్ల ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ కోర్సు మొదటి, మూడు, ఐదు, ఏడు, తొమ్మిదో సెమిస్టర్స్ రెగ్యులర్ పరీక్షా ఫీజును 24 వరకు, రూ.500 అపరాధ రుసుంతో 30 వరకు సంబంధిత కళాశాలల్లో చెల్లించవచ్చని పేర్కొన్నారు. పరీక్షలను వచ్చే నెలలోనే నిర్వహిస్తామని, తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు.

పీహెచ్‌డీ ప్రవేశ పరీక్ష నోటిఫికేషన్

వివిధ ఫ్యాకల్టీలకు సంబంధించిన కేటగిరీ 2 కింద పీహెచ్‌డీ ప్రవేశాలకు ప్రవేశపరీక్ష నోటిఫికేషన్ విడుదల చేసినట్లు డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ డైరెక్టర్ ప్రొ. పాండురంగారెడ్డి తెలిపారు. అభ్యర్థులు 24 నుంచి వచ్చే నెల 23 వరకు తమ పేర్లను నమోదు చే సుకుని దరఖాస్తులు దాఖలు చేయాలని సూచించారు. రూ.2000 అపరాధ రుసుంతో మార్చి 5వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని చెప్పారు.

నిర్మాణ్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ హెడ్ క్వార్టర్స్ అండ్ గ్లోబల్ ఇంపాక్ట్ కెపాబిలిటీ సెంటర్ (జీఐసీసీ)ని శనివారం మాదాపూర్‌లో ప్రారంభించారు. ఐటీ ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ... నిర్మాణ్ స్వచ్ఛంద సంస్థ కొన్నేండ్లుగా అందిస్తున్న నిస్వార్థ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఫైనాన్స్ సెక్రటరీ రోనాల్డ్‌రోస్, దివ్యదేవరాజన్, అలుగు వర్షిణి, సంస్థ వ్యవస్థాపకుడు, సీఈఓ మయూర్ పంత్నలా పాల్గొన్నారు.

- కొండాపూర్

వన్‌టైం చాన్స్ పరీక్షా తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ : ఓయూ పరిధిలోని పీజీ కోర్సుల వన్‌టైం చాన్స్ పరీక్షల తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొ. శశికాంత్ తెలిపారు. ఎమ్మెస్సీ, ఎంఏ, ఎంకాం, ఎంఎస్ డబ్ల్యూ, బిలిబ్ఐఎస్సీ, బీసీజే, ఎంలిబ్ఐఎస్సీ, ఎంజేఅండ్ఎంసీ, ఎంకాం (ఐఎస్) కోర్సుల అన్ని సెమిస్టర్ల వన్‌టైం చాన్స్ బ్యాక్‌లాగ్ పరీక్షలను వచ్చే నెల 5నుంచి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.in లో చూసుకోవచ్చని సూచించారు.

PUBLIC NOTICE

In continuation of Public Notice published on 23.08.23 in Namaste Telangana daily newspaper and REPLY TO PUBLIC NOTICE PUBLISHED on 17.10.2024 in Namaste Telangana Daily Newspaper, my client Sri.K Bhagavandas S/o late Asheerwadham once again intends to state that Sri. NISHIT HARWALKER in not having any valid title in respect of lands available in Survey Nos. 1270, 1271, 1272, 1274, 1275, 1276, 1281 and 1282 comprising to an extent of AC 98.35 gts located in Nandigoam village and Mandal of R.R District. Further he also entered in to Development Agreement with an respected Construction Company with the co-operation the then Learned District Collector and the then Tasildar who worked during July 2021 to December 2021 for the reasons best known to them. Further my client already referred the matter to the National Scheduled Caste Commission - NEW DELHI to safe guard the interest of scheduled caste prospective entrepreneurs Further my client intends to implede in WP.no. 16625 of 2024 before the Hon'ble court of Hyderabad at this context my client state that my client already fixed Iron sheets fencing in and around the subject land, and keep watch and ward duly informing all the concerned officials. Hence my client cautioned the innocent buyers not to entertain Sri. NISHIT HARWALKER and others. Further, my client will initiate all proceedings as per the rules and Acts under force against trespassers to grab the open lands purchased by scheduled caste entrepreneurs

Sd/- **P.R. RAJASEKHAR**
Advocate
H.No. 44.CMN-33. Karla Marx Nagar, SBI Colony Beside, Kurnool City, Kurnool District, A.P. Pin-518004. Ph: 9392726440